# ప్రవక్తగా దావీదు

ప్రవక్తగా అతని పాత్రను గూర్చి ఆలోచింపకుండ దావీదు జీవిత పఠనాన్ని ముగించలేం.

కీర్తనల గ్రంథాన్ని భక్తి భావనకు సంబంధించిన దానిగా మనం సహజంగా తలంచినా, ఆ గ్రంథంగుండా బలీయమైన ప్రవచనపు తీగ సాగిపోతుంది. పునరుత్థానం తరువాత ప్రభువైన యేసు తన శిష్యులను సిద్ధపరచుతున్నప్పుడు ఆయన యిలా అన్నాడు: "–మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, **కీర్తనలలోను** నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరవలెనని నేను మీయొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను" (లూకా 24:44; ఒత్తి పలకడం నాది). పాత నిబంధనలోని ఏ రచన కంటెను ఎక్కువగా క్రొత్త నిబంధన లేఖకులు వక్తలు కీర్తనలనుండి కోట్ చేశారు. వారు కోట్ చేసిన వాటిలో ఎక్కువ భాగం దావీదువే.

దావీదు సమూయేలుచే అభిషేకింపబడిన "నాటనుండి యెహోవా ఆత్మ దావీదు మీదికి బలముగా వచ్చెను" (1 సమూ. 16:13). దేవుని ఆత్మ దావీదుకు జరిగించిన ఒక కార్యము దేవాలయమును గూర్చిన సమూనాను ఆయన అతనికిచ్చాడు (1 దినవృ. 28:19). దావీదు తన కీర్తనలను వ్రాసినప్పుడు అతడు దైవ ప్రేరేపితుడయ్యాడు. "దావీదు కడపటి మాటలు" యిలా ప్రారంభమౌతాయి:

> దావీదు రచించిన చివరి మాటలు ఇవే; యెష్షయి
> కుమారుడగు దావీదు పలికిన దేవోక్తి యిదే;
> యాకోబు దేవునిచేత అభిషిక్తుడై మహాధిపత్యము
> నొందినవాడును ఇశ్రాయేలీయుల స్తోత్రగీతములను
> మధురగానము చేసిన గాయకుడునగు దావీదు పలికిన దేవోక్తి యిదే.
> "యెహోవా ఆత్మ నా ద్వారా పలుకుచున్నాడు;
> ఆయన వాక్కు నా నోట ఉన్నది" (2 సమూ. 23:1, 2).

తన ప్రతిపాదనలో గుప్తమైయున్న దంతటిని దావీదు గ్రహించి యుండకపోవచ్చు. దావీదు కీర్తనలు జీవితపు పరిస్థితులనుండి ఉద్భవించాయి. తనలో కలిగిన ఉద్వేగాలను అవి వ్యక్తపరచాయి. రాబోవు మెస్సీయాకు తాను ఎంతవరకు సాదృశ్యమైయున్నాడో అతడు గ్రహించలేక పోవచ్చు. తన ప్రతిపాదనలలో ఎన్ని క్రీస్తు ప్రభువుయొక్క జీవితంలో వాటి పూర్తి నెరవేర్పును కనుగొంటాయో కూడా అతడు ఎరుగక పోవచ్చు.

దావీదు దేవుని ప్రవక్తయైయున్నట్టు క్రొత్త నిబంధనలో అనేక లేఖన భాగాలు అంటాయి. యూదాకు బదులు వ్యక్తిని ఏర్పరచుకొనే సమయంలో పేతురు కీర్తన 19 మరియు 109నుండి యిలా అన్నాడు, "–సహోదరులారా, యేసును పట్టుకొనినవారికి త్రోవ చూపిన యూదానుగూర్చి పరిశుద్ధాత్మ దావీదుద్వారా పూర్వము పలికిన లేఖనము నెరవేరవలసియుండెను" (అపొ. 1:16). పేతురు తొలి ప్రసంగం చేసినప్పుడు, కీర్తన

16నుండి కోట్ చేస్తూ అతడిట్లన్నాడు: "అతడు ప్రవక్తయై యుండెను గనుక – అతని గర్భఫలములోనుండి అతని సింహాసనముమీద ఒకని కూర్చుండబెట్టుదును అని దేవుడు తనతో ప్రమాణపూర్వకముగా ఒట్టుపెట్టుకొనిన సంగతి అతడెరిగి ... ఆయన పునరుత్థానమును గూర్చి చెప్పెను" (అపొ. 2:30, 31). అపొ. 4లో, అపొస్తలులు ప్రార్థించినప్పుడు, వారు కీర్తన 2నుండి కోట్ చేశారు. "–అన్యజనులు ఏల అల్లరి చేసిరి? ప్రజలెందుకు వ్యర్థమైన ఆలోచనలు పెట్టుకొనిరి? ... అని నీవు పరిశుద్ధాత్మ ద్వారా మా తండ్రియు నీ సేవకుడునైన దావీదు నోట పలికించితివి" (25 వ.). హెబ్రీ పత్రికయొక్క రచయిత తన పాఠకులను ప్రోత్సహింప గోరినప్పుడు, అతడు కీర్తన 95నుండి కోట్ చేశాడు. "ఇంతకాలమైన తరువాత దావీదు గ్రంథములో–నేడని యొక దినమును నిర్ణయించి యున్నాడు. నేడు మీరాయన మాట వినినయెడల మీ హృదయములను కఠినపరచు కొనకుడి" (హెబ్రీ. 4:7).

క్రొత్త నిబంధనలో కోట్ చేయబడిన కొన్ని కీర్తనలు యిక్కడున్నాయి (క్రొత్త నిబంధన లేఖనాలు బ్రాకెట్లులో ఉన్నాయి): 2:1 (అపొ. 4:25, 26); 2:7 (అపొ. 13:33); 2:9 (ప్రకటన 2:27; 12:5; 19:15); 5:9 (రోమా 3:13); 10:7 (రోమా 3:14); 14:1–3 (రోమా 3:10–12); 18:49 (రోమా 15:9); 19:4 (రోమా 10:18); 22:1 (మత్తయి 27:46); 22:18 (మత్తయి 27:35; లూకా 23:34; యోహాను 19:24); 32:1, 2 (రోమా 4:7, 8); 34:20 (యోహాను 19:36); 41:9 (యోహాను 13:18); 69:9 (యోహాను 2:17); 69:21 (మత్తయి 27:34); 110:1 (మత్తయి 22:44; మార్కు 12:36; లూకా 20:42, 43; అపొ. 2:34, 35); 118:22 (మత్తయి 21:42; మార్కు 12:10; లూకా 20:17; అపొ. 4:11; ఎఫెసీ. 2:20; 1 పేతురు 2:7); 118:26 (మత్తయి 21:9; 23:39; మార్కు 11:9; లూకా 13:35; 19:38; యోహాను 12:13). ఈ కీర్తనల్లో ఎక్కువ భాగం దావీదుకు ఆరోపింపబడ్డవే; మరి యే యితర రచయితకు ఆరోపింపబడలేదు.

పైన యివ్వబడిన క్రొత్త నిబంధన లేఖన భాగాలలో, అనేక విధాలుగా కీర్తనలు ఉపయోగించబడ్డాయి. కొన్ని సందర్భాలలో, క్రొత్త నిబంధన రిఫరెన్సు, కీర్తనలలోనుండి నేరుగా నెరవేర్చబడినట్టు తెలుపుతుంది. కొన్ని సందర్భాల్లో, కీర్తనల్లో ఏమి సంభవించిందో దానికి సమాంతరంగా క్రొత్త నిబంధన సంఘటనలున్నాయి. కొన్ని సందర్భాల్లో కీర్తనల భాష తగినట్టుగ ఉపయోగింపబడింది.

దావీదు ద్వారా దేవుడు ఎలా పని చేశాడో నీవు ఆలోచించినప్పుడు, అతని ప్రధానమైన పనిని మరచిపోకు: అతడు ప్రవక్తయైయున్నాడు!